


శ్రీ పూడిపెద్ది

శాస్త్రి:—ఔనే? ఈ పెట్టిగానీ నువ్వ సవరించే వేమిటి? ఇందులో వస్తువు లేవీ కన బడవు!

భార్య:—అదేమో నండీ! నాకేలా? మీ వస్తువులేవో నా కెందుకూ? అదేమో మరీ వచ్చి, అమ్మి అత్తవారింటికి వెళ్లిపోయిన దగ్గర నుంచీ నే నంటే తలేనా దువ్వుకోలేదు. నా కొచ్చి ఊరికే బెంగా.

Saraswata Niketanam, VETAPALEM




వెంకట రమణయ్య

శాస్త్రి:—పిల్ల అత్తవారింటికెళితే బెంగ

దేనికే? దానికేం గాని ఇందులో నా బంగా తక్కువ! అన్నీ ఉన్నాయి కదూ నా మెళ్ళోను?

రం పతగం పెట్టేను, తీసేవా!

శాస్త్రి:—అదికాదే-మెడలంటారు. గుం

భార్య:—ఏం పతకం?...నా కదొక్కటే డ్రని బిళ్ళ బంగారపుది.

భార్య:—ఏమో నా కేం తెలుసూ మెడలే అంటారో ఏపే అంటారో ! గుండీ పెట్టింది కాదూ ? మోరు లాగుంటుంది. పతక మంటారేమిటి ? బిళ్ళ మరి...అదేను

శాస్త్రి:—ఔనే, అదేను, ఏం చేసేవు ?

భార్య:—ఏం చేసేను ? కోప్పడతారేమిటి? ఊరికేను...అమ్మకున్నానా ? ఆర్చుకున్నానా? నేనేం తినేశానా ? సుబ్బికి నా పేరు పెట్టింది. మూడేళ్ళ ముండయింది. అదీ వట్టి మొలతో నడుస్తూ ఉంటే నాకు జాలేసింది – మరి...

శాస్త్రి:—అయితే ఏం చేసేవు ?

భార్య:—కలియ బడతారేమిటండీ అన్నిటికీని ? బొందు పోసి దాని మొలకు కట్టేశాను. మరెందుకూ అది మీకు ? ఎంతో బాగుంది చక్కాను ? సుబ్బి ముండ పొంగి పోయింది. మరేవచ్చి...ఏముంది నాజన్మానికి ? అమ్మి కూడా ఎంచకాన్కో ఉందంది. మరి...అందుకేకాదూ చేయించేరూ ?

శాస్త్రి:—నీ మొగం లాగే ఉంది...పోనీ ఆ పెట్టేదీ ? ...దంతంపెట్టి ... అదెవరి కేనా ఇచ్చేశావా యేమిటి ?

భార్య:—నే నెవరికిచ్చేయడం? బాగుందండీ! నా చుట్టాలెవరున్నారు ? మీకూ పిల్లకీ కాదని నేనెవరికి పెడతాను – ఒక్కగాని ఒక్కపిల్ల పసుపు కొమ్ము లాగు మరున్నారా ? మరున్నారా ? ఏమిటలా చీదరించు కుంటారు ఎప్పుడూ. కసరడమేను – ఊరికే ! మొగాళ్ళ కే వ్రాసూ అక్కరలేదు. ఆడాళ్ళేదేనా చేస్తే ఆక్షేపణ

శాస్త్రి:—ఆ పెట్టేదే ?

భార్య:—అదేమో నండీ ! బాగుంది ఆ పెట్టేలా మీకూ ? మరి...ముసలితనంలో నాకేలా? అత్తారింటి కెళుతూన్న అమ్మికి బొట్టు పెట్టిలేదు. ఎన్నిమాట్లు చెప్పినా తెచ్చేరులే? ఇప్పుడు గదా బుద్ధిపుట్టి తెచ్చేరనుకున్నాను. ఏం తేవడం ? నాడెమా ? నా మొగమా ? అప్పుడు నేనది చూచి తొండం బందు వేయించి దానికి కప్పతాళం కొన్నాను.

శాస్త్రి:—అయితే ఆ పెట్టి దానికిచ్చీశావా యేమిటి ?

భార్య:—నేను తినేశాను – ఇంత నమ్మకం లేక పోవడ మేమిటండీ – కావలస్తే అల్లుడు పేర వ్రాసి కనుక్కోండి. ఆ పెట్టికే అమ్మి పొంగి పోయింది.

శాస్త్రి:—అయ్యో యెంతపనే ! అందులో కాగితం ఉండాలి ? అదేం చేసేవు ?

భార్య:—ఏమిటీ కలియబాటు ! ఇక సరి పోయిందండీ మీ అదాటు ! నా మీదే అంతాను – పాపం ! మరెవళ్ళున్నారు ? మీ రొసరొసలు పడడానికి ? కానీయండి ! ఎక్కడో దేనికో చికాకు పడ్డారు కాబోలు, అదంతా నా మీద చూపిస్తున్నారు – నే నేం చదువు కున్నానా ? ఏడుపా ? నాకేలా కాగితం, తినేది గనకనా. తినేస్తానా ?

శాస్త్రి:—(గట్టిగా) ఏం చేసేవయితే ?

భార్య:—నేనేం చేసేను? పెట్టి కొన్న వాళ్ళు నాలుగు డబ్బీలు కొని తెచ్చుకోరూ ?

శాస్త్రి:—కాగితం ఏం చేసేవే?

భార్య:—బాగుందండీ మీ సాధింపు. అలా చూస్తున్నారేమిటి? కొడతారా యేమిటి? కాగితాని కింత కంగాళీ ఏమిటండీ? కాటుకా కుంకుం అదీ పొట్లాలు కట్టేసి ఆ పెట్లోనే పడేశాను. నాకేం దాని బంగారం అంటుకు పోలేదు. చాల్లెద్దురూ - ఇవేళ చూసేనూ, ఏమిటి మిమ్మల్ని - సారె వచ్చిన నాటినుంచీ చూస్తున్నాను _ ఈగను చూసి ఇల్లు చిచ్చెడతారు _ అభం శుభం లేక ఆకాశం అంత జట్టీ పెడుతున్నారు ?

శాస్త్రి:—(చిన్నబోయి) అయ్యో నీ తెలివి మండా? ఏమే ఇలాటి దానివి పోగు అయినావు! ఎంత పని చేసేవే? మరీ కలిసి రాని పని చేసేవే? అన్నట్టు ఆశాలువ ఉండాలేం చేసేవు, అదేనా పారేయ్ నామొగాన. అడిగిన వాళ్ళకు దాన్ని చూపించి ఏదో బొంకుతాను. ఉన్నాదా అది. మాటాడవేం? నీ మంకుతనం మండి పోనూ?

భార్య:—నాకు తెలీదండీ! మీకు సంజాయిషీలు చెప్పే సరికి నాకు పీకెండి పోతూంది. నాలుక తెగి పోతూంది. ఏమెనా అంటే మీకు కోపంగాని, చలికాలం వెళ్లి పోయాక ఇప్పుడు శాలు వేలా? మెత్తగా ఉంటుంది పరుచుకోడానికి, మీ పేరు మీదుగా అబ్బిగాడికి కట్నం వద్దండీ? ఏం భాగ్యం - భూమిలిచ్చేరా పుట్లలిచ్చేరా మీరు. పెట్టుకొని అమ్మి మురిసి పోతూంది. దాని మొగుడు వద్దంటున్నాను - మీ మీద అమ్మికున్న ప్రేమ మీకమ్మి మీద లేదు _ ఇది తెలిసి అమ్మి వద్దంది. దాని ఊసేమిటి? ప్రాతగుడ్డల మూటలో కట్టేసి బండీలో పడేశాను. వాడు మీ అంతవాడు కావాలని _ మీ వెన్నుమీది గుడ్డ వాడికి వద్దండీ? అన్నిటికీ కోపమే? మంచి పనిచేసినా ఒక్కలాగే ఉంది నా బ్రతుకు! తప్పులేందే నిప్పులు త్రొక్కుతున్నారేమిటి? నా కింత కన్న చేతకాదు. ఇటు పఝుని మీరే చేసుకోండి అన్ని పనులూనూ? నా మీద నే పూచీ పెట్టకండి. నా కింతే చేతనవును.

శాస్త్రి:—ఏడిసినట్టే ఉంది నీ చేత! అవేమిటనుకున్నావు? మొన్న జరిగిన షష్టిపూర్తి సభలోనూ నా కిచ్చిన బహుమతులే!

భార్య:—ఏమటామాట - నే నెంత తెలివి తక్కువ దాన్నయినా ఆ మాత్రం ఎరగనుటండీ? ముత్తెం లాటి మొగపుట్టుక పుట్టిన మీకీ మొల బిళ్ళెందుకూ? ఆ బొట్టు పెట్టెందుకు? మూరెడు కాగితం ముక్కా- ముచ్చి అంచుల శాలువానూ? చాలు చాలు?

శాస్త్రి:—అయ్యో ఊరంత డబ్బు పెట్టి కొన్నారే అవి!

భార్య:—ఎవరు నమ్మతారండీ ఆమాటలు? ఒక కాసెత్తుంటుందేమో ఆబిళ్ళ - ఎన్నో అరలున్న గదులు పెట్టి పావలా కిస్తున్నారు మన వూరు సంతలోనే _ ఆ మాటకొస్తే దీనికి తొండాం బందేనా లేదు - శాలువ ఒక్కటే కాదూ? అది మాత్రం ఏమిటి పలాచగా ఉల్లి పొర లాగుంది.

శాస్త్రి:—నీ తెలివి మండా! నీకు నేనిక చెప్పలేనే! అవతల పెద్దమనిషి వచ్చి సావిట్లో కూర్చున్నాడే బహుమతులు చూస్తానన్నాడే! ఏం దారి! ఒక్కటేనా లేదాయెను. అతని మొగం ఎలాచూసేదే! బహుమానం కాదు, నా కవమానం తెచ్చేవే!